తూర్పు గోదావరి

వార్త



శుక్రవారం 20, జులై 2018 పేజీలు 16

## అన్నివిభాగాల్లో ఈసీఈ అత్యుత్తమం: రెక్టార్



బ్రోచర్ విడుదల చేస్తున్న రెక్టార్ తదితరులు

కాకినాడ సిటీ, జూలై 19, ప్రభాతవార్త:

ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల విభాగం అన్నిరంగాలకన్నా అత్యుత్తమమైనదని జేఎన్‌టీయూకే రెక్టార్ కె.పూర్ణానందం అన్నారు. వర్శిటీ ప్రాంగణంలోని ఈసిఈ సెమినార్ హాల్లో వీఎల్ఎస్ఐ డిజైన్, సిగ్నల్ ప్రాసెసింగ్, ఇమేజ్ ప్రాసెసింగ్ ఎంబెడెడ్ సిస్టమ్ అంశంపై రెండురోజులపాటు జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన రెక్టార్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో సాంకేతిక పురోగతి ఈసీఈ విభాగంద్వారా ప్రస్ఫుటితమైందన్నారు. పూర్వకాలంలో సాంకేతిక క్లిష్టతరంగా ఉండేదని, కానీ విఎల్ఎస్సై, ఎంబెడెడ్ విధానంద్వారా శాటిలైట్ల పనితీరు, రక్షణశాఖ నిర్వహణ సునాయాసంగా చేయగలుగుతున్నారన్నారు. ఈ సందర్భంగా సదస్సు విధివిధానాలతో కూడిన సంచిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూసీఈకె ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాదరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ ఎ.ఎం.ప్రసాద్, బి.బాలకృష్ణ, ఎన్ఐటి రూర్కెలా నుంచి ప్రొ.ఉమేష్‌చంద్రపాటిల్, భువనేశ్వర్ ఇంజనీరింగ్ కాలేజి తరపున బి.లీలాకుమారి, కె.ఝాన్సీరాణి, అరుణత్రిపాఠి, పరిశోధక విద్యార్థులు, వలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.




ఈ టాబ్స్ సాఫ్ట్‌వేర్ సదస్సులో పాల్గొన్న రెక్టార్, యూసీఈకె ప్రిన్సిపాల్ తదితరులు

## ఈ టాబ్స్ సాఫ్ట్‌వేర్‌పై సదస్సు

కాకినాడ సిటీ, జూలై 19, ప్రభాతవార్త:

జేఎన్‌టీయూకే సివిల్ సెమినార్ హాల్లో ఈటాబ్స్ సాఫ్ట్‌వేర్ అంశంపై టెక్విప్ 3 నిధుల సాయంతో సదస్సు నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన రెక్టార్ పూర్ణానందం, గౌరవ అతిథులుగా యూసిఈకె ప్రిన్సిపాల్ జివిఆర్ ప్రసాదరాజు, వైస్ ప్రిన్సిపాల్ బి.బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ త్రీడైమన్షన్ సాఫ్ట్‌వేర్ చాలా ప్రసిద్ధి పొందిందని, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌కు ఇది ఉపయోగకరమన్నారు. సివిల్ ఇంజనీరింగ్ పరిశ్రమల్లో స్ట్రక్చరల్ డిజైన్స్ ఎనాల్సిస్ ఈ సాఫ్ట్‌వేర్ జతచేసి అద్భుత డిజైన్లు రూపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి ఎం.స్వరూపరాణి, ఎస్.షమీనాబా, తిరుపతి ఎస్ఎస్ఎస్‌క్యాడ్ సెంటర్‌కు చెందిన మహేష్. వలు విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.